# 36వ సర్వసభ్య సమావేశపు తీర్మానాలు

**తేదీ**: 9 ఆగస్ట్ 2025; **సమయం:** సాయంత్రం 5:00 గంటలకు; **వేదిక:** అసోసియేషన్ సమావేశ మందిరం.

సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ యొక్క 36వ సమావేశం, పైన పేర్కొన్న తేదీ, సమయం మరియు వేదిక వద్ద జరిగింది. సమావేశంలో జరిగిన కార్యక్రమ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1. **స్వాగత వచనాలు:** హాజరైన గౌరవనీయ సభ్యులందరికీ ప్రధాన కార్యదర్శి వి. నరసింహా రావు గారి స్వాగత వచనాలతో సమావేశం ప్రారంభమైంది.

2. **నూతన సభ్యులకు ఆహ్వానం:** అసోసియేషన్ లో కొత్తగా చేరిన సభ్యులు వి. పి. రాజు గారికి, కె. విజయానంద్ గారికి మరియు పి. యల్. శ్రీనివాస్ గారికి సభ్యులందరూ కరతాళ ధ్వనులతో స్వాగతం తెలియజేశారు. అటు పిమ్మట కె. విజయానంద్ గారు మరియు పి. యల్. శ్రీనివాస్ గారు స్వపరిచయం చేసుకున్నారు.

3. **జన్మదిన సత్కారాలు:** పుట్టినరోజును జరుపుకునే సాంప్రదాయంలో భాగంగా, ఆగస్ట్ నెలలో జన్మదినం గల ఈ క్రింది సభ్యులను అసోసియేషన్ ద్వారా శాలువాలతో సత్కరించడం జరిగింది.

    1. కె. కె. శర్మ గారు — 05/08/1957
    2. బి. బుచ్చయ్య గారు — 20/08/1943
    3. కె. విజయానంద్ గారు — 02/08/1954

    అనుపస్థితులైన ఈ క్రింది సభ్యులకు కరతాళ ధ్వనులతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయబడినవి.

    4. వి. నాగ ప్రభాకర్ గారు — 10/08/1959
    5. సి. హెచ్. హేమసుందర్ గారు — 23/08/1957
    6. కె. సంపత్ కుమార్ గారు — 12/08/1946
    7. డి. సుబ్బారాజు గారు — 15/08/1964
    8. తంగిరాల సీతారామ రావ్ గారు — 14/08/1948
    9. బి. శ్రీనివాస్ రావ్ గారు — 01/08/1965

4. **సంవత్సరం పూర్తి చేసుకున్న అసోసియేషన్ భవన నిర్మాణ సంబరం:** 'మరో రెండు రోజులలో వచ్చే అగస్ట్ 12 వ తేదీకి అసోసియేషన్ భవన ప్రారంభోత్సవం జరిగి ఒక సంవత్సరం పూర్తవుతుంది' అనగానే సభ్యులందరూ కరతాళ ధ్వనులతో హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.

5. **79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక:** 2025 అగస్ట్ 15వ తేదీన, 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఉదయం 8:30 గంటలకు పతాకావిష్కరణ జరుపబడుతుంది. పతాకావిష్కరణ కార్యక్రమం జరుపుకొనడానికి రూ3000.00 లకు మించకుండా ఖర్చుచేయుటకు నిర్ణయించనైనది. 9 గంటలలోపు మనవద్ద కార్యక్రమాన్ని ముగించుకొని, అవకాశం ఉన్నవాళ్ళు కాలనీలోని గ్రీన్ పార్క్ లో జరిగే పతాకావిష్కరణ కార్యక్రమం లో పాల్గొనవచ్చు.

6. **చిట్ ఫండ్ డ్రా:** అసోసియేషన్ యొక్క చిట్ ఫండ్ మూడవ సిరీస్ లో, 4వ చిట్టీ కి డ్రా తీయడం జరిగింది. ఇందులో డా. యస్. మనోహర్ రావ్ గారు అదృష్ట విజేతగా ఎంపికయ్యారు.

7. **ఆర్థిక సమాచారం:** ఆర్థిక కార్యదర్శి మరియు కోశాధికారి అయిన వి. వేణు మోహన రావు గారు తెలియజేసిన నివేదిక ప్రకారం, ఆ రోజు వరకు వసూలైన వార్షిక నిర్వాహణ చార్జీలన్నీ ఖర్చై పోగా మిగిలిన సొమ్ము మొత్తం కార్పస్ ఫండ్ మాత్రమే. వసూలైన ఆ కార్పస్ ఫండ్ సొమ్మును ఫిక్సెడ్ డిపాజిట్ చేస్తే, ఇక అసోసియేషన్ ఖర్చులకు మిగిలే సొమ్ము రూ.0.00లు.

8. **కార్పస్ ఫండ్:** కార్పస్ ఫండ్ ఆవశ్యకత గురించి పలువురు సభ్యులు మాట్లాడుతూ, అందరూ తమవంతు సహాయాన్నందించి అసోసియేషన్ ను బలిష్టం చెయ్యాలని కోరారు. చివరగా, అందరి అభిప్రాయాలను పరిగణించిన పిదప అధ్యక్షులు, 'కార్పస్ ఫండ్ ఐచ్ఛికం. ఇది తప్పనిసరి చెల్లించాల్సినది కాదు. అయినప్పటికీ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి వారి శక్తి మేరకు చెల్లించాలని కోరారు. భవన నిర్మాణం పూర్తయిన తరువాత చేరిన సభ్యులందరూ రూ.3800లకు తగ్గకుండా చెల్లించి అసోసియేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

9. **అధ్యక్షోపన్యాసం:** అధ్యక్షులు తన ఉపన్యాసంలో, కొంత మంది సభ్యులు ప్రత్యక్షంగా, పరోక్షంగా, తనతో చర్చించిన, విన్నవించుకున్న విశయాలను దృష్టిలో ఉంచుకొని ఈ క్రింది విశయాలను ప్రస్తావించారు.

    1. సభ మర్యాదను కాపాడాల్సిన బాధ్యత, సభలో పాల్గొనే సభ్యులందరిదీ.
    2. సభలో కోపోద్రిక్తులై పరుషంగా కానీ, హాస్య ధోరణిలో గానీ, వ్యంగ్యంగా గానీ మాట్లాడి ఎదుటివారి మనోభావాలు దెబ్బతినకుండా ప్రవర్తించాలని సూచించారు.

3. సభ్యులందరూ పరస్పరం గౌరవించుకుంటూ, గౌరవాన్ని ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో వ్యవహరించాలని హితవు పలికారు.
4. 70 సంవత్సరాలు దాటిన సీనియర్ సభ్యులకు ఇవన్నీ చెపాల్సిన విశయాలు కావు అన్నారు.
5. గట్టున ఉండి రాళ్ళు విసరకుండా, అవే రాళ్ళను తెచ్చి, పేర్చి, అందమైన భవన నిర్మాణం చెయ్యాలని, కేవలం ప్రశ్నించడం, విమర్శించడమే కాకుండా, నిర్మాణాత్మక సలహాలనిస్తూ, మన అసోసియేషన్ ను మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లేట్లుగా చెయ్యాలని కోరారు.

10. **సన్మానాలు:** కాలనీ మాజీ అధ్యక్షులైన నరసింహా రెడ్డి గారిని, అసోసియేషన్ సభ్యులు సాదరంగా ఆహ్వానించి, ఘనంగా సన్మానించారు. వారు కాలనీకి చేసిన సేవల గురించి ప్రధాన కార్యదర్శి వి. నరసింహారావు గారు, అధ్యక్షులు జయంత్ కుమార్ గారు, కార్యవర్గ సభ్యులు సి. హెచ్. లక్ష్మణ్ గౌడ్ గారు, ఐరేని యాదగిరి గౌడ్ గారు మాట్లాడారు. చివరగా నరసింహారెడ్డి గారు మట్లాడుతూ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ తను చేయగలిగిన సహాయాన్ని తప్పకుండా చేస్తానని వాగ్దానం చేశారు.

11. **వందన సమర్పణ:** చాలా కాలంగా ఎదురు చూస్తున్న సమయం కలిసి రాలేదు, కాని ఈ రోజు ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు అసోసియేషన్ సభ్యులందరికీ చాలా సంతోషంగా ఉందని చెపుతూ, ఈ సమయాన్ని కేటాయించినందుకు వారికి నరసింహారావు గారు కృతజ్ఞతలు తెలపడంతో సమావేశం ముగిసింది.